బాలలను పనిలో పెట్టుకోవడం నేరం



మెకానిక్‌తో మాట్లాడుతున్న పోలీసులు

శ్రీకాకుళం క్రైమ్: బాలలను పనిలో పెట్టుకోవడం చట్టరీత్యా నేరమని ఏహెచ్‌టీయూ ఎస్సై వెంకటరావు అన్నారు. నగరంలోని 80 రోడ్ల కూడలి వద్ద 16 ఏళ్ల కుర్రాడిని మెకానిక్ షెడ్డులో ఓ వ్యక్తి పనికి పెట్టుకున్నాడు. అక్కడ తనిఖీకి వెళ్లిన ఎస్సై బాలుడిని పనిలో నుంచి తప్పించి తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. గురువారం వారికి కౌన్సెలింగ్ ఇస్తామన్నారు.

సంక్షేమాన్ని చేరువ చేసేందుకే 'జగనన్న సురక్ష'

- ఎచ్చెర్ల ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

రణస్థలం: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలనే లక్ష్యంతోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. జె.ఆర్.పురం-2 గ్రామ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురికి వివిధ ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రజలకు జవాబుదారీతనం ఉండాలనే ఉద్దేశంతో జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా సత్వరమే 11 సేవలు అందిస్తున్నామన్నారు. జగనన్న సురక్ష ద్వారా ఇంటింటిని జల్లెడ పట్టి మరీ లబ్ధిదారులకు అవసరమైన జనన, మరణ, కుల, ఆదాయ, రేషన్ కార్డు వంటి 11 రకాల ధ్రువీకరణ పత్రాలను ఉచితంగా అందజేస్తున్నట్టు పేర్కొన్నారు. గ్రామ, మండల స్థాయి అధికారులందరూ ప్రజలకు అందుబాటులో ఉంటారని చెప్పారు. అనంతరం ముందస్తుగా బర్త్‌డే కేక్‌ను ఎమ్మెల్యే కిరణ్‌కుమార్ కట్ చేశారు. కార్యక్రమంలో జగనన్న సురక్ష ప్రత్యేకాధికారి సుమబాల, మండల ప్రత్యేకాధికారి బి.హెచ్. దుర్గారావు, తహసీల్దార్ సనపల కిరణ్‌కుమార్, ఎంపీడీవో ఆర్.వి. రమణమూర్తి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, వైస్ ఎంపీపీ రాయపురెడ్డి భుజంగరావు, మండల నాయకులు మహంతి పెదరామినాయుడు, చిల్ల వెంకటరెడ్డి, మైలపల్లి కామరాజు, రెడ్డి విశ్వేశ్వరరావు, జె.ఆర్.పురం సర్పంచ్ బవిరి రమణ, గ్రామ నాయకులు పచ్చిగుళ్ల సాయిరాం, పిన్నింటి సత్యంనాయుడు, టేకి బ్రహ్మాజీ, పిన్నింటి గౌరినాయుడు, ముద్దాడ రాజశేఖర్ ఉన్నారు.



ముందస్తుగా బర్త్‌డే కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

భక్తిశ్రద్ధలతో గణపతి హోమం



గణపతి హోమం నిర్వహిస్తున్న అర్చకులు

శ్రీకాకుళం కల్చరల్: పాతశ్రీకాకుళంలోని ధర్మశాస్తా దేవాలయంలో అయ్యప్పస్వామికి బుధవారం గణపతి హోమం చేశారు. అలాగే స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు, సహస్రనామార్చనలు జరిగాయి. అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఆలయ ధర్మకర్త ఎల్.నందికేశ్వరరావు, ఆలయ కమిటీ సభ్యులు హాజరయ్యారు.

నేడు డి.ఆర్.వలస, పున్నాంలో 'జగనన్న సురక్ష'

జి.సిగడాం: డి.ఆర్.వలస, పున్నాం గ్రామ సచివాలయాల్లో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం జరగనుందని ఎంపీపీ మీసాల సత్యవతి బుధవారం తెలిపారు. ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు.

ముగిసిన వైఎస్సార్ క్రికెట్ టోర్నీ


విజేతగా నిలిచిన బన్నీ టీంకు ట్రోఫీ అందజేస్తున్న అంధవరపు సూరిబాబు, స్వరూప్ తదితరులు

శ్రీకాకుళం న్యూకాలనీ: గత ఐదు రోజులుగా శ్రీకాకుళంలో కన్నులపండువలా జరిగిన వైఎస్సార్ పరిమిత ఓవర్ల క్రికెట్ టోర్నీ బుధవారం రాత్రితో ముగిసింది. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి పురస్కరించుకుని శ్రీకాకుళం నగరంలోని ఎన్టీఆర్ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్ మైదానంలో ఈ నెల 8న పోటీలు ప్రారంభమైన విషయం తెలిసిందే. బుధవారం జరిగిన ఫైనల్స్ మ్యాచ్‌లో రవి టీం, బన్నీ టీం తలపడ్డాయి. ఉత్కంఠ పోరులో బన్నీ టీం విజేతగా నిలిచి ట్రోఫీని కైవశం చేసుకోగా.. రవి టీం రన్నరప్‌తో సరిపెట్టుకుంది. విజేతలకు కళింగవైశ్య రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ అంధవరపు సూరిబాబు, వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం కన్వీనర్ మెంటాడ స్వరూప్, పార్టీ నాయకులు ఊన్న నాగరాజు, బరాటం సంతోషం, డీఎస్ఏ బాస్కెట్‌బాల్ కోచ్ జి.అర్జున్‌రావురెడ్డి తదితరులు హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా ముఖ్యమేనని సూరిబాబు, స్వరూప్ అన్నారు. కార్యక్రమంలో ప్రవీణ్, లవకుమార్, గణేష్, కొర్లయ్య, జయ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

24న ఆధ్యాత్మిక కథల పోటీలు

శ్రీకాకుళం కల్చరల్: తిరుమల తిరుపతి దేవస్థానాలు, హిందూ ధర్మప్రచార పరిషత్ శ్రీకాకుళం శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 24న ఆధ్యాత్మిక కథలపై 'కథ చెపుతావా ఊకొడతాం' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రోగ్రాం ఆర్గనైజర్ ఎం.లలితారాణి ఒక ప్రకటనలో తెలిపారు. ఎచ్చెర్ల మండలం పొన్నాడ హైస్కూల్లో ఉదయం 10 గంటల నుంచి పోటీలు జరుగుతాయని పేర్కొన్నారు. 7 నుంచి 10 ఏళ్లలోపు విద్యార్థులు జూనియర్స్ విభాగం, 11 నుంచి 15 ఏళ్ల విద్యార్థులు సీనియర్స్ విభాగంలో పాల్గొనవచ్చని తెలిపారు. ఆసక్తి గల వారు 9866914160, 9553745950 నంబర్లను సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

త్వరలో అందుబాటులోకి స్నానపుగదులు

అరసవల్లి: అరసవల్లి సూర్యనారాయణ స్వామి వారి ఆలయ ఇంద్రపుష్కరిణి సత్రం వెనుక భాగంలో 32 మరుగుదొడ్లు, స్నానపుగదులున్న కాంప్లెక్స్‌ను త్వరలోనే అందుబాటులోకి తీసుకొస్తామని ఆలయ ఈవో వి.హరిసూర్యప్రకాష్ తెలిపారు. వీటి నిర్మాణ పనులను బుధవారం పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. ఆలయానికి వస్తున్న భక్తులకు అందుబాటులోనే వీటిని నిర్మించామన్నారు. దాతన సహకారంతోనే 16 మరుగుదొడ్లు, 16 స్నానపుగదులను పురుషులు, స్త్రీలకు వేర్వేరుగా నిర్మిస్తున్నామన్నారు.

నేడు రాగోలు, లంకాంలో జగనన్న సురక్ష

శ్రీకాకుళం రూరల్: మండల పరిధిలోని రాగోలు పంచాయతీ బావాజీపేట, లంకాం పంచాయతీలో గురువారం ఉదయం తొమ్మిది గంటలకు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో రామ్మోహన్ తెలపారు. గ్రామస్తులంతా హాజరై ప్రభుత్వ సేవలను వినియోగించుకోవాలని కోరారు.

ప్లాస్టిక్‌కు స్వస్తి చెబుదాం

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): కాగితపు సంచుల వాడకాన్ని ప్రోత్సహించి..ప్లాస్టిక్ సంచుల వినియోగానికి చరమగీతం పాడుదామని మెప్మా పీడీ కిరణ్‌కుమార్ అన్నారు. శ్రీకాకుళం రైతుబజారు సమీపంలోని ఓ డిపార్టుమెంట్ స్టోర్స్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ శ్రీకాకుళం హర్షవల్లి వ్యవస్థాపక అధ్యక్షుడు హారికా ప్రసాద్ అధ్యక్షతన ప్రపంచ కాగితపు సంచుల దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో కాగితపు సంచుల తయారీని ప్రోత్సహించేలా ఇచ్ఛాపురం, పలాస, ఆమదాలవలస, శ్రీకాకుళంలో నాలుగు చోట్ల ఏర్పాటు చేయనున్నట్టు వెల్లడించారు. లయన్స్ క్లబ్ శ్రీకాకుళం హర్షవల్లి అధ్యక్షురాలు కరణం శోభారాణి మాట్లాడుతూ.. ప్లాస్టిక్ సంచుల వాడకం వలన భూగర్భ జలాలు దెబ్బతింటున్నాయన్నారు.

హర్షవర్ధన్‌కు సత్కారం


హర్షవర్ధన్, తండ్రి వెంకటరమణను సత్కరిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం న్యూకాలనీ: జాతీయ అండర్–13 బ్యాడ్మింటన్ పోటీల్లో రెండు పతకాలు సాధించిన బలగ లక్ష్మీ హర్షవర్ధన్‌ను బుధవారం శాంతినగర్‌కాలనీలోని ఇండోర్ స్టేడియంలో బ్యాడ్మింటన్ పేరెంట్స్ అసోసియేషన్ ప్రతినిధులు, సభ్యులు సత్కరించారు. రూ.10వేల నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు. కోచ్‌లు, సీనియర్ క్రీడాకారులు, క్రీడాకారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పాత విధానాన్నే అమలు చేయాలి

శ్రీకాకుళం కల్చరల్: అన్నవరం వీరవెంకట సత్యనారాయణ స్వామి దేవస్థానం కొండపై శుభకార్యాలు చేయించేందుకు పురోహితులను సరఫరా చేసేందుకు బహిరంగ వేలంపాట నిర్వహించడాన్ని ఆంధ్రప్రదేశ్ పురోహిత బ్రహ్మణ సమాఖ్య తీవ్రంగా ఒక ప్రకటనలో ఖండించింది. గత విధానాన్నే కొనసాగించేలా అధికారులు నిర్ణయం తీసుకోవాలన్నారు. ప్రకటన విడుదల చేసిన వారిలో సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు తెన్నేటి సునీల్ శర్మ, జిల్లా అధ్యక్షుడు మోడూరి సంతోష్ శర్మ, వాహినీపతి షణ్ముఖ రామారావులు ఉన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

రణస్థలం: అగ్ని ప్రమాదాలు సంభవించే సమయంలో నివారణకు తీసుకోవాలన్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన ఉండాలని రణస్థలం అగ్నిమాపక కేంద్రం అధికారి పైలా అశోక్ అన్నారు. కోష్ట గ్రామంలోని నారాయణ పాఠశాలలో అగ్ని ప్రమాదాల నివారణపై బుధవారం అవగాహన కల్పించారు. గ్యాస్, ఆయిల్‌కు మంటలు వ్యాపించినప్పుడు ఏలా నివారణ చర్యలు చేపట్టాలో డెమో చేసి చూపించారు.

వాండ్రంగిలో వైద్య సేవలు

జి.సిగడాం: వాండ్రంగి గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ విధానంలో వైద్య సేవలను బుధవారం అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న జి.సిగడాం వైద్యఅధికారిణి పొన్నాడ హరితాశ్రీ మాట్లాడుతూ.. ఫ్యామిలీ డాక్టర్ విధానం ద్వారా రోగులకు ఇంటి వద్దనే వైద్య సేవలను ప్రభుత్వం అందజేస్తోందన్నారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ సంధ్యారాణి, హెచ్‌వీ రమాదేవి ఉన్నారు.





























అన్నదాన పథకానికి విరాళం


శ్రీకాకుళం కల్చరల్: సత్యసాయి సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిమ్స్ అన్నపూర్ణ నిత్య అన్నదాన పథకానికి పది వేల విరాళం సమకూరింది. డాక్టర్ రూప, డాక్టర్ ప్రవీణ శివకుమార్‌లు తమ కుమార్తె కొయ్యాన రెహాన్స్ పుట్టిన రోజు సందర్భంగా ఈ విరాళాన్ని అన్నపూర్ణ సంఘం కార్యదర్శి కిల్లాన ఫాల్గుణ రావుకు బుధవారం అందచేశారు.

















వలంటీర్లకు వందనం

సేవలు మరచిపోలేం



నేను కుటుంబ సభ్యులతో కలిసి మామిడి తోట కాపలాకు వెళ్లాను. అక్కడ అనారోగ్య సమస్యలు తలెత్తాయి. నడవలేని పరిస్థితిలో మంచానికే పరిమితం అయ్యాను. గ్రామంలోకి వచ్చి పింఛన్ డబ్బులు తీసుకోవడానికి వీలుకాలేదు. విషయం తెలియడంతో మా గ్రామానికి చెందిన వలంటీరు పి.శ్రీనివాసరావు మామిడి తోట వద్దకు వచ్చి పింఛన్ అందజేశాడు. అతని సేవలు మరిచిపోలేం.

– బొత్స నరసయ్య, వృద్ధాప్య పింఛన్ లబ్ధిదారుడు, అదపాక, లావేరు మండలం

ఆస్పత్రికి వచ్చి పింఛన్ అందజేసి..



నేను గీత కార్మికుడిని. పింఛన్ వస్తుంది. వెన్నెముఖకు సంబంధించిన అనారోగ్య సమస్య ఉండటంలో విశాఖపట్నంలోని ప్రైవేటు ఆస్పత్రిలో ఆపరేషన్ జరిగింది. దీంతో గ్రామంలో పింఛన్ తీసుకోవడానికి వీలుకాలేదు. విషయం తెలుసుకున్న వలంటీరు పాట్నూరు హేమ విశాఖలోని ఆస్పత్రికి వచ్చి పింఛన్ అందజేశారు. ఆమె బాగా సేవలు అందిస్తుంది.

–గొండు మండలయ్య, గీత కార్మికుడు, మురపాక, లావేరు మండలం

కుటుంబ సభ్యుడిలా..



నేను దివ్యాంగుడిని. ప్రభుత్వ పథకాలే ఆధారం. మా వలంటీర్ ఇనప రాజులు ప్రతి నెల ఒకటో తేదీనే ఇంటికి వచ్చి పింఛన్ అందజేస్తున్నారు. కుటుంబ సభ్యుడిలా అండగా నిలుస్తున్నాడు. కరోనా సమయంలో మాస్కులు అందజేయడం, నిత్యవసర సరుకులు సరఫరా చేసేవారు. నిరంతరం ఫీవర్ సర్వే చేస్తున్నారు. వలంటీర్ల సేవలు వెలకట్టలేనివి.

– గురుగుబెల్లి సహదేవుడు, ఎచ్చెర్ల

వలంటీర్ లేకపోతే పింఛన్ వచ్చేది కాదు



ఆరోగ్యం బాగోలేక విశాఖలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సమయంలో వలంటీరే అండగా నిలిచాడు. తమ గ్రామానికి చెందిన సతీష్ ప్రతినెల ఆస్పత్రికి సొంతడబ్బులు ఖర్చు చేసుకుని వచ్చి పింఛన్‌ను అందజేసి వెళ్లేవారు. వలంటీర్ లేకపోతే నాకు పింఛన్ వచ్చేది కాదు.

– పతివాడ యర్రయ్య, కొండములగాం, రణస్థలం మండలం

కష్టకాలంలో గ్రామ వలంటీర్లు అండగా ఉంటున్నారని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కరోనా వంటి భయంకర రోజుల్లో వారే ప్రజలకు విశేష సేవలు అందించారని కొనియాడుతున్నారు. వానొచ్చిన..వరదొచ్చిన..కరెంటు పోయినా.. ఆరోగ్య సమస్యలు వచ్చినా స్వచ్ఛంద సేవకులే ముందుకొచ్చి సమస్యలను తెలుసుకుని పరిష్కరిస్తున్నారని చెబుతున్నారు. వలంటీర్లకు వందనమంటున్నారు.

















ప్రభుత్వ సేవలు దేశానికే ఆదర్శం

- వైఎస్సార్‌సీపీ యువనేత రామ్‌మనోహర్‌నాయుడు



సర్టిఫికెట్లను అందజేస్తున్న రామ్‌మనోహర్‌నాయుడు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న సేవలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ధర్మాన ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు అన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడంతో పాటు ఇంటింటికీ సంక్షేమాన్ని చేరువ చేయడం ద్వారా ప్రభుత్వానికి మంచి గుర్తింపు వచ్చిందన్నారు. శ్రీకాకుళం నగరంలోని 26వ డివిజన్ అరసవల్లి, మహాలక్ష్మీనగర్ కాలనీ, మండల వీధుల్లో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టినప్పటి నుంచి పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను తీసుకొచ్చారన్నారు. ఇచ్చిన హామీల్లో 99 శాతం పారదర్శకంగా అమలు చేయడం చూస్తున్నామన్నారు. ప్రభుత్వ సేవలను ఇంటి వద్దకే అందించేలా వలంటీర్, గ్రామ సుపరి పాలనలో భాగంగా సచివాలయం వ్యవస్థలను తీసుకొచ్చారన్నారు. ప్రజా సమస్యల తక్షణ పరిష్కారం కోసం స్పందన, జగనన్నకు చెబుదాం కార్యక్రమాలు అమలు చేస్తున్న ఘనత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. పంట సాగు కార్డులు, కొత్త రేషన్ కార్డు, లేదా రేషన్ కార్డు విభజన, ప్రభుత్వ డేటాకు సంబంధించి కుటుంబ వివరాల్లో మార్పులు చేర్పులు ఇలా అన్ని రకాల సర్టిఫికెట్లను జగనన్న సురక్ష పథకం ద్వారా ఉచితంగా అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చల్ల ఓబులేసు, ఏసీపీ రమణమూర్తి, మున్సిపల్ మాజీ ఛైర్‌పర్సన్ ఎం.వి పద్మావతి, వడ్డీ ఉదయ్, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

చెట్టుపొదిలాంలో 'పొలం పిలుస్తోంది'

జి.సిగడాం: ఆధునిక పద్ధతులను అవలంబిస్తూ పంటలను సాగు చేస్తే అధిక దిగుబడులు సాధ్యమని రణస్థలం వ్యవసాయశాఖ ఏడీఏ వడ్డాది శ్రీనివాసరావు అన్నారు. చెట్టుపొదిలాం గ్రామంలో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించి మాట్లాడారు. పంటలను సాగు చేసుకునే ముందు రైతులు వ్యవసాయ శాఖాధికారుల సూచనలు, సలహాలు తీసు కోవాలన్నారు. తక్కువ నీటితో ఎక్కువ దిగుబడి, తక్కువ పెట్టుబడితో అధి క రాబడులు సాధించే దిశగా రైతులు పంటలను సాగు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏవో ఇ.శ్రీనివాసరావు, అగ్రికల్చర్ అసిస్టెంట్లు బొడసింగి రా ణి, అరసవిల్లి దివ్య, ద్రాక్షాయేణి, అలుగోలు లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

పాఠశాలలకు పుస్తకాలు అందజేత

ఎచ్చెర్ల క్యాంపస్: విద్యలో మెరుగైన ప్రమాణాలు అవసరమని ఎంఈవో కారు పున్నయ్య అన్నారు. ఎచ్చెర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఫరీదుపేట జెడ్పీ ఉన్నత పాఠశాల, పొన్నాడ జెడ్పీ ఉన్నత పాఠశాల, తోటపాలెం ప్రాథమికోన్నత పాఠశాలల్లో బెజ్జిపురం స్వచ్ఛం సంస్థ ఆధ్వర్యంలో ఇండియా లిటరసీ ప్రాజెక్టుకి ప్రత్యేక లైబ్రరీ పుస్తకాలు అందజేశారు. ప్రాజెక్టు కింద విద్యా ప్రగతి చెందుతోందన్నారు. ప్రతి విద్యార్థిపై వ్యక్తిగతంగా దృష్టి కేంద్రీకరించాలన్నారు. కార్యక్రమంలో ఎంఈవో -2 రాజకిశోర్, ప్రాజెక్టు కమ్యూనికటీ ఆర్గనైజర్ శ్రావణి, ప్రాజెక్టు సిబ్బంది పాల్గొన్నారు.

నారాయణపురం కుడికాలువ పనులు పూర్తి

ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్ల మండలంలో నారాయణపురం కుడికాలువ మరమ్మతులు పూర్తయ్యాయి. రూ. పది లక్షల జిల్లా పరిషత్ నిధులతో పనులు నిర్వహించారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి నీరు విడిచి పెట్టారు. ఎచ్చెర్ల మండలం పరిధిలో కుశాలపురం వద్ద సాగునీటి కాలువ జలాలకు ఎంపీపీ మొదలవలస చిరంజీవి బుధవారం పూజలు చేశారు. ఖరీఫ్‌లో సజావుగా సాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ముద్దాడ జర్పంచ్ ముద్దాడ శంకర్, నాయకులు బగ్గ రాజారావు, బెండు రామారావు, బొడ్డేపల్లి సుధాకర్ పాల్గొన్నారు.

తీర ప్రాంతంలో వాహనాల తనిఖీ

గార: తీరప్రాంతం గుండా ముష్కరులు చొరబాట్లు అరికట్టేందుకు గానూ చేపట్టిన మాక్‌డ్రిల్‌లో భాగంగా తీరప్రాంతంలో సివిల్ పోలీసులు చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. కళింగపట్నం నుంచి బలరాంపురం వరకు ఉన్న అన్ని గ్రామాల వద్ద పోలీసులు నిఘా పెంచారు. ఇందులో భాగంగా శ్రీకూర్మం, శాలిహుండం, మదీనాబాబా వంటి చారిత్రక ప్రదేశాలు, పెద్ద జంక్షన్‌ల వద్ద బుధవారం వాహనాల తనిఖీ చేపట్టారు. ఆయా కేంద్రాల వద్ద నిఘాను శ్రీకాకుళం ఒకటో పట్టణ సీఐ ఎల్.సన్యాసినాయుడు. ఎస్‌ఐ ఎస్.కామేశ్వరరావు పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.

ప్రజలకు అండగా ప్రభుత్వం

గార: ప్రజలకు అండగా వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని ఎంపీపీ గొండు రఘురామ్ అన్నారు. కళింగపట్నం సచివాలయం పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం సర్పంచ్ తమ్మిన మౌనికారాణి అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. అనంతరం పలువురికి ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ జెన్ని రామారావు, తమ్మిన అప్పలరాజు, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ ముంజేటి కృష్ణమూర్తి, పీస గోపి, ఈవోపీఆర్‌డీ బి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

'నాడు-నేడు' పనులు చేపట్టకపోతే చర్యలు

లావేరు: ప్రభుత్వ పాఠశాలల్లో 'నాడు-నేడు'పనులు చేపట్టకపోతే సంబంధిత హెచ్‌ఎం, ఇంజినీరింగ్ సిబ్బందిపై చర్యలకు ఉన్నతాధికారులకు సిఫారసు చేస్తామని లావేరు-1, 2 ఎంఈవోలు ఎల్.ఈశ్వరరావు, ఎం.మురళీకృష్ణారావు చెప్పారు. వెంకటాపురంలోని ప్రాథమిక పాఠశాల, హైస్కూల్‌ను బుధవారం సందర్శించారు. ఇక్కడ జరుగుతున్న నాడు-నేడు పనులను పరిశీలించారు. అయితే పనుల్లో వృద్ధి కనిపించకపోవడంతో హెచ్‌ఎంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పనులు వేగవంతంగా చేపట్టి పూర్తి చేయించాలని హెచ్‌ఎం కవితకు ఆదేశించారు. హైస్కూల్, ప్రాథమిక పాఠశాలల హెచ్‌ఎంలు అరుణకుమారి, కవిత ఉన్నారు.

















